www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 27 ఫిబ్రవరి 2024

5

తూర్పుగోదావరి

సెనగలు క్వింటాల్ రూ.5,440 : జెసి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

2023-24 రబీ సీజన్లో రైతులు పండించిన సెనగలు మద్దతు ధర క్వింటా ఒక్కింటికి రూ.5,440 చొప్పున కొనుగోలు చేసేందుకు నిర్ణయించామని జెసి ఎన్.తేజ్ భరత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి కొనుగోలు కమిటీ నిర్ణయం మేరకు రైతు భరోసా కేంద్రాల అధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము మార్క్ ఫెడ్ ద్వారా శెనగలు కొనుగోలు కేంద్రాలను రైతు భరోసా కేంద్రాలు వద్ద, శాంపిల్స్ పరిశీలన, ఈ-క్రాప్‌లో నమోదైన రైతులను రిజిస్ట్రేషన్ చేస్తారన్నారు. రైతులు పంట శాంపిల్స్‌ను కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లి నాణ్యత ప్రమాణాలు సరిచూసుకొని, పేర్లను రిజిస్ట్రేషన్ చేసెకోవాలని మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ డి.ప్రతాప్ కోరారు. వివరాలకు ఆర్‌బికెల్లో సంప్రదించాలన్నారు.

జనసేనలో ముసలం

జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్‌కు మొండిచేయి

నేడు కడియం నుంచి రాజమహేంద్రవరం దేవీచౌక్ వరకూ జనసేన ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిది

జనసేన పార్టీలో ముసలం మొదలైంది. జిల్లాలో రూరల్ స్థానంపై అధినేత నిర్ణయం ఆ పార్టీ శ్రేణులను తీవ్ర అసంతృప్తికి గురి చేసింది. రాజమహేంద్రవరం రూరల్ స్థానంలో పోటీపై టిడిపి, జనసేన నేతలు ఎవరికి వారే దీమా వ్యక్తం చేశారు. జనసేన పార్టీ శ్రేణుల అంచనాలను జనసేనాని పవన్‌కళ్యాణ్ తలకిందులు చేశారు. కందుల దుర్గేష్ నిడదవోలు నుంచి పోటీ చేయాలని ఆదేశించారు. అయితే నిడదవోలు నియోజక వర్గంలో పరిస్థితులు ఆశాజనకంగా లేవు. అక్కడి మాజీ ఎంఎల్‌ఎ బూరుగుపల్లి శేషారావు జనసేనకు సహకరించేది లేదని చెబుతూ కార్యక్రమం చేపట్టిన విషయం విధితమే. దీంతో రాజమహేంద్రవరంలో జనసైనికులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. జై జనసేన, జై కందుల పేరుతో నేడు కడియం నుంచి దేవీచౌక్ వరకూ ర్యాలీ చేపట్టనున్నారు. ఇరుపార్టీల అధినేతలు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

తొలి జాబితాలో ఒక్కరికే చోటు

టిడిపి, జనసేన కూటమి ఇటీవల తొలి జాబితాను విడుదల చేసిన విషయం విధితమే. జాబితాలో జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో మూడు అసెంబ్లీ స్థానాలు మాత్రమే ప్రకటించారు. ఈ మూడింటిలో రాజానగరం సీటును జనసేనకు అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ పేరును ఖరారు చేశారు. అనపర్తి నియోజకవర్గంలో నలమిల్లి రామకృష్ణారెడ్డి, రాజమహేంద్రవరం సిటీ అభ్యర్థిగా ఆదిరెడ్డి వాసులను బరిలో నిలపనున్నట్లు తెలిపారు. తాజాగా రాజమహేంద్రవరం రూరల్ స్థానం మాజీ ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరికి కేటాయించారని, జనసేన జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్‌కు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తెలిపారు. నిడదవోలు నుంచి పోటీ చేయాలని సూచించారు. అయితే కొన్ని సంవత్సరాలుగా కందుల దుర్గేష్ రాజమహేంద్రవరం రూరల్ స్థానంపై కేంద్రీకరించారు. అధినేత నిర్ణయంతో ఎటూ తేల్చుకోలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా పునరాలోచిస్తారనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

పట్టు వదలని ఎంఎల్‌ఎ గోరంట్ల

రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి వరుసగా రెండు ఎన్నికల్లో రూరల్ స్థానం నుంచి గెలుపొందారు. తాజా ఎన్నికల్లో మరోసారి గెలిస్తే మూడో సారి హాట్రిక్ నమోదు చేసే అవకాశం ఉంది. జనసేన- టిడిపి పొత్తు ప్రకటించినప్పటి నుంచి రూరల్ స్థానంపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. అయితే కందుల దుర్గేష్ జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కావడంతో తప్పనిసరిగా సీటు ఖరారు చేస్తారనే నమ్మకం జనసేన శ్రేణుల్లో ఉండేది. గోరంట్ల బుచ్చయ్య చౌదరి రూరల్ బరిలో తానే నిలబడతానని దీమా వ్యక్తం చేశారు. ఇటీవల పవన్ కళ్యాణ్ పర్యటన అనంతరం రాజమహేంద్రవరం రూరల్ స్థానం తనదేనని కందుల దుర్గేష్ ప్రకటించిన రోజే తానూ మరో ప్రకటన చేశారు. రూరల్ స్థానం టిడిపిదేనని కార్యకర్తలు ఆందోళన చెందొద్దంటూ స్పష్టం చేశారు. టిడిపి అధినేత చంద్రబాబుపై ఒత్తిడి తెచ్చి తన స్థానాన్ని పదిలం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ స్థానంలో ఏ పార్టీకి ఇచ్చినా పరస్పర సహకారంపై నీలి నీడలు కమ్ముతున్నాయి. అధికార పార్టీకి కలిసి వచ్చే అవకాశాలు మెండుగా కన్పిస్తున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు.

శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన మంత్రి వేణు, ఎంపీ భరత్

మారనున్న రైల్వే స్టేషన్ రూపురేఖలు

మంత్రి వేణుగోపాలకృష్ణ, ఎంపీ భరత్‌రామ్

అభివృద్ధి పనులకు వర్చువల్‌గా ప్రధాని శంకుస్థాపన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్ రూపురేఖలు మారబోతున్నాయని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. సోమవారం రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ, మంత్రిలతో పాటూ అధికారులు హాజరయ్యారు. రూ.270 కోట్లతో ఈ అభివృద్ధి పనులు జరుగనున్నాయి. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాల కృష్ణ మాట్లాడారు. రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌కు 172 ఏళ్ల చరిత్ర ఉందన్నారు. రైల్వే స్టేషన్ అభివృద్ధిని స్వాగతిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీకి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ మార్గాని భరత్‌రామ్ మాట్లాడుతూ రైల్వే అభివృద్ధికి సంబంధించిన పలుమార్లు ప్రతిపాదనలను కేంద్ర రైల్వే శాఖ మంత్రికి పంపించామన్నారు. అంతేకాకుండా ఆయన్ని స్వయంగా కలిసి వివరించామన్నారు. ఈ ప్రతిపాదనలకు స్పందించి అమృత భారత్ స్టేషను పథకంలో భాగంగా రూ.270 కోట్లు మంజూరు చేశారన్నారు. ఈ సందర్భంగా ప్రధానికి, కేంద్ర రైల్వే శాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాజమండ్రి రైల్వేస్టేషన్ ఇంటిగ్రేటెడ్ రైల్వే స్టేషన్‌గా మారబోతోందన్నారు. భవిష్యత్తులో వేగవంతమైన వందే భారత్ వంటి రైళ్లు అనేకం రానున్న దృష్ట్యా గోదావరి నదిపై మరో కొత్త వంతెనకు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి అందజేశానని తెలిపారు. ఇది ప్రస్తుతం పరిశీలనలో ఉందన్నారు. కొవ్వూరు - భద్రాచలానికి కొత్త లైన్ పడుతోందని, విశాఖ - విజయవాడ థర్డ్ లైన్ వేస్తున్నారని ఎంపీ తెలిపారు. రైల్వే స్టేషను రోడ్డు వెడల్పు చేయాల్సి ఉందని, ఇందుకు గాను వి.ఎల్.పురం వద్ద 4వేల గజాల స్థలాన్ని రైల్వే శాఖకు అప్పగించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి సోము వీర్రాజు, ఎడిఆర్ ఎమ్‌డి శ్రీనివాసరావు, ప్రోగ్రాం ఇన్‌ఛార్జి డి.ప్రసాద్ తదితతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వికసిత్ భారత్, వికసిత్ అమృత్ అంశంపై వ్యాచరచన, డ్రాయింగ్, వ్యాయామ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.

చిన్నారులతో మంత్రి వేణు

బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఎన్నికల విధులకు సంబంధించి నోడల్ అధికారులకు ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాల్లో నోడల్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, 2024 సార్వత్రిక ఎన్నికల నిర్వహణ పూర్తి అయ్యే వరకు ప్రతి ఒక్క నోడల్ అధికారి వారికీ కేటాయించినా బాధ్యతలను సమర్థ వంతంగా పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో 16 నోడల్ టీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ సంబంధిత నోడల్ అధికారుల ప్రణాళికపై సమీక్ష నిర్వహిస్తారన్నారు. అందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. స్వీప్ కార్యకలాపాలపై ఇటీవల జరిగిన ఎన్నికల కమిషన్ సమావేశంలో జిల్లాకి చెందిన నోడల్ టీమ్ చక్కటి ప్రజెంటేషన్ ఇచ్చిందన్నారు. మిగిలిన నోడల్ అధికారులూ అందుకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రతి నోడల్ అధికారీ వారి అనుబంధ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. నోడల్ అధికారుల విధులు, బాధ్యతలు, సూచనలు, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను జెసి ఎన్.తేజ్‌భరత్ వివరించారు. విధి నిర్వహణలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అతిక్రమిస్తే తీవ్రంగా పరిగణిస్తామన్నారు. ఎన్నికల సంబంధిత అధికారుల సామర్థ్యాన్ని పెంపొందించడం, శిక్షణ ఇవ్వడం, శిక్షణా వేదిక ఏర్పాట్లు, అన్ని లాజిస్టిక్‌లు, శిక్షణ సామగ్రి, వాటి పంపిణీ వంటి వాటికి నోడల్ అధికారులే బాధ్యత వహించాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సహాయ కలెక్టర్ సి.యశ్వంత్‌కుమార్, డిఆర్‌ఒ జి.నరసింహులు, కెఆర్‌ఆర్‌సిఎస్‌డిటి ఆర్.కృష్ణ నాయక్, ఇతరా అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

అందరి వాడు ఆదిరెడ్డి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు) అందరి వాడని ఆ పార్టీ నాయకులు ఉన్నారు. ప్రెస్‌క్లబ్‌లో సోమవారం టిడిపి నగర ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధ, కార్యదర్శి కిలపర్తి శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శి మరుకుర్తి రవియాదవ్, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, ఉర్లంకల లోకేష్ ప్రెస్‌మీట్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ బిసిల అందరికీ వాసు అభిమాన వ్యక్తి అని అన్నారు. బిసిలంతా ఐక్యంగా ఆయన్ని గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఆయన గెలుపు కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఆదిరెడ్డి కుటుంబంపై అందిరకీ విశ్వాసం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా తామంతా కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో టిడిపి నగర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి ద్వారా పార్వతిసుందరి, కార్యదర్శి లాల్‌ఖాన్, బిసి సెల్ నగర అధ్యక్షులు బుడ్డిగ రవి, తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కందికొండ అనంత్, టిడిపి నాయకులు కరగాని వేణు, మల్లెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పల్స్‌పోలియోను జయప్రదం చేయాలి

టాస్క్‌ఫోర్స్ జిల్లా కమిటీ సమావేశంలో కలెక్టర్ మాధవీలత

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

మార్చి 3న నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ స్పందన హాల్లో పల్స్ పోలియోపై జిల్లా టాస్క్ ఫోర్సు కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడారు. జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి అన్నిశాఖలు, స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరమన్నారు. జిల్లాలో ఐదేళ్లలోపు పిల్లలు 1,90,479 మంది ఉన్నారన్నారు. వీరందరికీ పోలియో చుక్కలు వేయాలన్నారు. జిల్లాలో 1,060 పల్స్ పోలియో బూత్‌లను ఏర్పాటు చేశామన్నారు. 60 ట్రాన్సిట్ టీమ్‌లు, 47 మొబైల్ టీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. సంచార జాతులు, మైగ్రేషన్ జనాభా ఉన్న ప్రాంతాలు, ఇటుక బట్టీలు, భవన నిర్మాణ ప్రాంతాలు వంటి 465పై రిస్క్ ప్రాంతాలను గుర్తించామన్నారు. ఈ ప్రాంతాల్లో 2,694మంది పిల్లలను గుర్తించామన్నారు. వీరికి మొబైల్ టీమ్‌ల ద్వారా పోలియో చుక్కలు వేస్తారన్నారు. ఈ సమావేశంలో జెసి ఎన్.తేజ్‌భరత్, డిఆర్‌ఒ జి.నర్సింహులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ఎన్.రాజకుమారి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మాధవీలత

కడియం : మార్చి 3న జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి ఓరియెంటేషన్ శిక్షణ కడియం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ జిఆర్.మనోజ్, వైద్యాధికారులు డాక్టర్ ఎన్.జెస్సీసుప్రియ, డాక్టర్ ఎం.మణిజ్యోత్స్న ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పల్స్‌పోలియోలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వైద్యులు వివరించారు. మొదటి రోజు బూత్‌లలో పోలియో చుక్కలు వేస్తారని రెండవరోజు, మూడవరోజు గృహాలను సందర్శించడం ద్వారా ఎవరైనా మొదటిరోజు వేయించుకోని పిల్లలు ఉంటే వారిని గుర్తించి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. 100 శాతం పిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నారు. మండల పరిధిలో 35 బూత్‌లు, ఒక మొబైల్ టీం, ఒక ట్రాన్సిట్ టీం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణాధికారులు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం : జాతీయ పల్స్ పోలియో కార్యక్రమానికి సంభందించిన మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం ఉండ్రాజవరం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్‌ఎస్‌ఎస్‌వి.ప్రసాద్ అధ్యక్షతన సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమానికి ఉండ్రాజవరం పిహెచ్‌సి పరిదిలో 36 బూత్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఎలక్ట్రికల్ ఎఇ ఎన్.దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, జెసి తదితరులు

ఆర్థిక అక్షరాస్యత పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ కె.మాధవీలత, జెసి తేజ్ భరత్, ఎల్‌డిఎం డివి.ప్రసాద్, డిఆర్‌ఒ జి.నరసింహులు తదితరులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ విద్యార్థులకు ఆర్థిక అవగాహన కల్పించాలన్నదే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలని పిలుపు నిచ్చారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా పాఠశాల, డిగ్రీ చదివే విద్యార్థులకు చిత్రలేఖనం, వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహిస్తారన్నారు. ఏటా ఫిబ్రవరి నెలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 26వ తేదీ నుంచి మార్చి 1 వరకు ఈ వారోత్సవాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్‌భరత్, సహాయ కలెక్టర్ సి.యశ్వంత్‌కుమార్, టూరిజం ఆర్‌డివి స్వామినాయుడు, ట్రైనర్ ఎస్‌డిసిలు పి.సువర్ణ, ఎం.భానుప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు సూర్యారావుపాలెంలో వైద్యశిబిరం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

తణుకులోని లయన్స్ క్లబ్ మైత్రి ఆధ్వర్యంలో కె.సావరం పంచాయతీ పరిధిలోని సూర్యారావు పాలెంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నామని సర్పంచ్ నార్ని రామకృష్ణ తెలిపారు. తన తండ్రి నానాజీ జ్ఞాపకార్థం ఈ శిబిరాన్ని నిర్వహిస్తుమన్నారు. సొసైటీ ఆవరణలో నిర్వహించే ఈ ఉచిత వైద్య శిబిరంలో కళ్లు, చెవి, ముక్కు, గొంతు సమస్యలు, షుగర్, ఊపిరితిత్తులకు సంబంధించిన అన్ని సమస్యలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రత్యేక వైద్య నిపుణుల బృందం వైద్య సేవలు అందిస్తుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు.

సూర్యచంద్రకు వైసిపి నాయకుల పరామర్శ

ప్రజాశక్తి-గోకవరం

టిక్కెట్ రాకపోవడంతో ఆమరణ నిరాహార దీక్షకు దిగిని జనసేన జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి పాటంశెట్టి సూర్యచంద్రను స్థానిక వైసిపి నాయకులు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడారు. మంచి భావజాలం, ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న పాటంశెట్టి మూడు రోజులుగా దీక్ష చేపడుతున్నప్పటికీ, టిడిపి, జనసేన నాయకులు పట్టించుకోకపోవడం చాలా దారుణమన్నారు. టిడిపి, జనసేన పార్టీలను నమ్ముకున్న ప్రతిఒక్కరూ మోసపోతారు అనడానికి పాటంశెట్టి విషయంతో తేటతెల్లమైందన్నారు. పరామర్శించిన వారిలో వైసిపి నాయకులు సుంకర వీరబాబు, దాసరి చిన్నబాబు, సమ్మెట మోహన్, వరసాల ప్రసాద్, సుంకర రమణ, నరాలశెట్టి నర్సయ్య, సర్పంచ్ బత్తుల శ్రీను, అక్షింతల రాజా, తోలేటి రాంప్రసాద్,కర్రి సూరారెడ్డి, బత్తుల నానాజీ, అధికారి బుజ్జి, నల్లల బుజ్జి, వీర్ల వెంకటేష్, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

పాటంశెట్టిని పరామర్శిస్తున్న వైసిపి నాయకులు

వాలంటీర్ల వ్యవస్థతో సుపరిపాలన

ప్రజాశక్తి-నల్లజర్ల

దేశంలో ఎక్కడా లేనివిధంగా వాలంటీర్, సచివాలయ వ్యవస్థతో రాష్ట్రంలో సిఎం జగన్మోహన్‌రెడ్డి సుపరిపాలనను అందిస్తున్నారని హోం మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. సోమవారం అచ్చన్నపాలెం కాకర్ల గంగరాజు కళ్యాణ మండపంలో నిర్వహించిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మండలంలోని 350 మంది వాలంటీర్లకు అవార్డులు ప్రదానం చేశారు. సింగరాజుపాలెం సచివాలయానికి చెందిన దుక్కిపాటి రాజేశ్వరి, యంత్రపాటి సుస్మిత లకు సేవా వజ్ర అవార్డులు రావడంపై మంత్రి అభినందించారు. వాలంటీర్లు మరింత బాధ్యతగా ప్రజలకు సేవలు అందించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల ధికారులు, నాయకులు, గ్రామ, వార్డు సచివాలయాల కోఆర్డినేటర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న హోం మంత్రి తానేటి వనిత

కార్టూ'నిజం'



అన్నింటిలోనూ దౌర్జన్యాలు, గూండాయిజం, దొంగోట్లు, రిగ్గింగూ... కష్టం సార్?

సకాలంలో అర్జీల పరిష్కారం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

స్పందనలో వచ్చిన అర్జీలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్పందనలో జెసి తేజ్ భరత్, డిఆర్‌ఒ జి.నరసింహులుతో కలిసి ఆమె అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన, జగనన్నకు చెబుదాంలో వివిధ సమస్యలపై ప్రభుత్వ శాఖలకు ప్రజల నుంచి అందిన వినతుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని సకాలంలో పరిష్కరించాలని జలస్థాయి అధికారులు ఆదేశించారు. ఆయా ప్రభుత్వ శాఖలు సంబంధించి ఆన్‌లైన్‌లో పంపిన వినతులను పరిశీలించి వాటిపై స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ యశ్వంత్‌కుమార్, డిఆర్‌ఒ జి.నరసింహులు, పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు వి.స్వామినాయుడు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు ఎం.భానుప్రకాష్‌రెడ్డి, పి.సువర్ణ, డిఎంహెచ్‌ఒ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డిసిహెచ్‌ఒ ఎం.సనత్‌కుమారి పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, జెసి, డిఆర్‌ఒ

దాతత్వం చాటుకున్న చందన నాగేశ్వర్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాష్ట్ర పచ్చదనం, సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. వేమగిరి రాందాస్‌పేటలో నివాసం ఉంటున్న కర్రి నూకాలమ్మ భరత ఇటీవల గుండెపోటుకు గురై మృతి చెందాడు. ఆమెకు ముగ్గుకు కుమార్తెలు ఉన్నారు. పిల్లలను చదివించలేక ఆర్థిక ఇబ్బందులు పడుతోంది. విషయం తెలుసుకున్న చందన నాగేశ్వర్ ఆమె కుటుంబాన్ని ఆర్థిక సాయం అందించారు. ముగ్గురు కుమార్తెలను చదివిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూకాలమ్మ చందనకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థిక సాయం అందిస్తున్న చందన నాగేశ్వర్

సమస్యలపై నిర్లక్ష్యం వద్దు : ఎంపీ భరత్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలో సమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా వెంటనే పరిష్కరించాలని ఎంపీ మార్గాని భరత్‌రామ్ ఆర్‌ఎంసి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన 21వ వార్డులో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నగరం అభివృద్ధి పథంలో పరుగుపెడుతోందన్నారు. ఎంఎల్‌ఎగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అజ్జరపు వాసు, ఎవి.రమణ, కొల్లేపల్లి శేషయ్య, హుండాయ్ రాజు, పి.నాగు, కె.ఈశ్వర్, చవ్వాకుల సుబ్రహ్మణ్యం, పవన్, కంది రాఘవ, రమణ, వార్డు పెద్దలు, పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వృద్ధురాలు ఆత్మహత్య

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కుటుంబసభ్యుల పలకరింపు కరువై ఓ మహిళ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థానిక కాకినాడరూరల్ మండలం బోట్ క్లబ్ వద్ద చోటుచేసుకొంది. సర్పవరం పోలీసులు అందించిన వివరాలు ప్రకారం.. కాకినాడ కాళ్ల సరోజు (70) తన భర్తతో కలిసి గత కొంతకాలంగా నాగమల్లి తోట బోట్ క్లబ్ ఏరియాలో నివసిస్తున్నారు. భర్త బ్యాంకులో పనిచేసి రిటైర్ అయ్యారు. పిల్లలు దూర ప్రాంతాల్లో తమ ఉద్యోగాల నిమిత్తం వెళ్ళిపోయారు. ఈక్రమంలో తనతో మాట్లాడడానికి ఎవరూ లేరంటూ భాధపడుతూ ఉండేవారు. మానసికంగా ఇబ్బంది పడటంతోపాటు, ఆరోగ్య సమస్యలు తేలేత్తాయి. సోమవారం ఉదయం బోట్ క్లబ్ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని సహాయ చర్యలు చేపట్టి మృతదేహన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ధవళేశ్వరం గ్రామంలో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని, వ్యభిచారం నిర్వహిస్తున్న నిర్వాహకులను పోలీసులు అరెస్టు చేశారు. నిర్వాహకురాలితో పాటూ విటుడిని అదుపులోకి తీసుకున్నారు. డబ్బుకు ఆశపడి వ్యభిచారానికి వచ్చిన ఇద్దరు మహిళలను సంరక్షించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి, కుటుంబ సభ్యులకు అప్పగించారు. వీరిని పట్టుకోవడంలో కీలక పాత్ర వహించిన సిఐ బి.తులసీధర్, ఎస్ఐ వి.క్రాంతి కుమార్, ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ సిబ్బందిలను ఎస్‌పి అభినందించారు.

అట్రాసిటీ కేసు నమోదు

ప్రజాశక్తి -మామిడికుదురు

పెదపట్నంలంకకు చెందిన ముత్తాబత్తుల రవిని కులం పేరుతో దూషించి దాడి చేసిన అదే గ్రామానికి చెందిన గుండాబత్తుల తరుణ్‌పై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేశామని నగరం ఎస్ఐ పి.సురేష్ తెలిపారు. శనివారం రాత్రి తనపై దాడి చేసారని రవి ఫిర్యాదు చేసారన్నారు. రవిపై తరుణ్ చేసిన ఫిర్యాదుపై కూడా కౌంటర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

గాయపడిన యువకుడు మృతి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

రోడ్డు ప్రమాదంలో గాయపడి అమలాపురం కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అమలాపురానికి చెందిన యండమూరి లోకేష్(22) సోమవారం మృతి చెందాడు. ఈ నెల 18న సిరిపల్లి మునిపల్లి రోడ్లో వెళ్తూ మండల పరిధిలోని అనాతవరం పంచాయతీ గుబ్బలవారి పాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. ఆ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లోకేష్ సోమవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మతదేహనికి అమలాపురం ఏరియా ఆసుపత్రిలో ముమ్మిడివరం సిఐ ఎన్ కొండయ్య పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

జనసేన ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

ప్రజాశక్తి - గోపాలపురం

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన యువకుడికి జనసేన పార్టీ తరపున రూ.25వేల ఆర్థిక సాయం అందించామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సోమరాజు తెలిపారు. ప్రమాదానికి గురైన చిట్యాలకు చెందిన గంగులకుర్తి రమేష్‌బాబును పార్టీ నాయకులతో కలిసి ఆయన సోమవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ తరపున రూ.25 వేల సాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. భవిష్యత్‌లోనూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కష్టాల్లో ఉన్నవారికి తక్షణ సహాయం అందించడమే జనసేన పార్టీ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పోల్నాటి రాజేంద్ర, ఉపాధ్యక్షులు పోసిన గణపతి, సూర్య భగవాన్, పగడాల మల్లిబాబు, వీరమళ్ల శ్రీను, జనసైనికులు పాల్గొన్నారు

ఓఎన్‌జిసి పరిహారం ప్రభుత్వ ఖాతాలో జమ

ప్రజాశక్తి - యానాం

మత్స్యకారులకు సంబంధించి ఓఎన్‌జిసి చెల్లించాల్సిన నష్టపరిహారం పుదుచ్చేరి ప్రభుత్వ ఖాతాలో సోమవారం జమ చేసినట్లు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి త్వరలో ప్రభుత్వ ఖాతా నుంచి 5289 మంది లబ్ధిదారులకు నేరుగా తమ బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. మత్స్యకారులు ఎవరు ఒక్క రూపాయి కూడా ఎవరికి ఇవ్వాల్సిన పనిలేదని అన్నారు.

చెత్త పేరుకుపోవడంతో మంత్రి ఆగ్రహం

ప్రజాశక్తి- కడియం

కడియం-దుళ్ల రోడ్డులో చెత్త పేరుకుపోవడంతో మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్త పేరుకుపోవడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు తలెతుతున్నాయి. అటుగా వెళ్లిన మంత్రి దీన్ని గుర్తించి వెంటనే ఎంపిడిఒ జి.రాజ్‌మనోజ్‌కు ఫోన్ చేశారు. తక్షణం చెత్తను తొలగించాలని ఆదేశించారు. దీంతో ఇఒపిఆర్‌డి విక్టర్ బాబును హుటాహుటిన ఎంపిడిఒ అక్కడికి పంపి చెత్త తొలగింపు పనులను చేపట్టారు. ఇఒపిఆర్‌డి వెంట దుళ్ల సర్పంచ్ కొండపల్లి పట్టియ్య తదితరులున్నారు.

రజకుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రజకుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, చేయూత పథకం ద్వారా ఆర్థిక భరోసాను కల్పిస్తుందని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. సోమవారం ధవళేశ్వరంలోని జక్కంపూడి సీతారత్నం మెమోరియల్ హాల్లో నిర్వహించిన రజకుల ఆత్మీయ సమావేశానికి మంత్రి వేణు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న బలహీనవర్గాల అభ్యుదయానికి వైఎస్ఆర్ హయాంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారాన్నరు. పిల్లల చదువులకు ఫీజు రియింబర్స్‌మెంట్ కల్పించారన్నారు. కష్టం తప్ప కల్మషం లేని సోదరులు రజకులన్నారు. నేడు సిఎం జగన్మోహన్‌రెడ్డి పేదల ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా పలు పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ అనసూయ పద్మలత పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

మృతుల్లో ముగ్గురు బాపట్ల వాసులు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో సోమవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. మృతులు బాపట్లకు జిల్లా నక్కబొక్కలపాడుకు చెందిన వారు. ప్రత్తిపాడు సిఐ శేఖర్‌బాబు తెలిపిన వివరాల మేరకు ఒడిశా నుంచి బాపట్లకు వైపు వెళ్తున్న లారీ టైరు పంక్చర్ కావడంతో ప్రత్తిపాడులోని పాదాలమ్మ గుడి వద్ద 216వ నెంబర్ జాతీయ రహదారి పక్కన నిలిపారు. లారీ డ్రైవర్ నక్కబొక్కలపాడుకు చెందిన దాసరి శివప్రసాద్ ఈ విషయాన్ని అదే రూటులో మరో లారీలో వస్తున్న అతని సోదరుడు దాసరి కిశోర్‌కు తెలిపారు. దీంతో కిశోర్ కూడా లారీలో అక్కడకి చేరకున్నారు. పాదాలమ్మ గుడివద్ద వృద్ధాశ్రమంలో పనిచేస్తున్న మలికి లోవరాజు సాయంతో శివప్రసాద్, కిశోర్, లారీ క్లీనర్ బండి నాగయ్య పంక్చరు పడిన లారీ టైరును బాగు చేస్తున్నారు. ఈ సమయంలో విశాఖ నుంచి రాజమహేంద్రవరం వైపు వెళ్తున్న ఆర్‌టిసి బస్సు వేగంగా వచ్చి వీరిని ఢీకొని ఆగకుండా వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్లు దాసరి శివప్రసాద్(43), దాసరి కిశోర్(37), బండి నాగయ్య(27), స్థానికుడు మలికి లోవరాజు(30) అక్కడి కక్కడే మృతి చెందారు.

చెల్లాచెదురుగా పడి ఉన్న మృతదేహాలు

స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పత్తిపాడు సిఐ శేఖర్‌బాబు, ఎస్ఐ పవనకుమార్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాలను ప్రత్తిపాడు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఢీకొట్టి వెళ్లిపోయిన బస్సును రాజానగరంలో పట్టుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

వాలంటీర్ల సేవలు అభినందనీయం

ఎంఎల్ఎ శ్రీనివాస్‌నాయుడు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

గ్రామ సచివాలయ వ్యవస్థకు, ప్రజలకు మధ్య వారధులుగా వాలంటీర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమని నిడదవోలు ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలోని వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. లంచాలకు, వివక్షకు తావు లేకుండా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందించేందుకు సిఎం జగన్ ఈ వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. అత్యంత విలువైన సేవావజ్ర మండలంలో ఇద్దరు వాలంటీర్లు సాధించారని తెలిపారు. కరోనా సమయంలోనూ ఎనలేని సేవలు అందించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జి.వరుణ్ సాయి, జిల్లా వ్యవసాయ సలహ మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, ఎంపీపీ పాలాటి యల్లారీశ్వరి, జడ్‌పిటిసి సభ్యులు నందిగం భాస్కరరామయ్య, కొఠారు సత్యనారాయణ, కఠారి సిద్ధార్థ రాజు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లతో ఎంఎల్ఎ శ్రీనివాస్‌నాయుడు

జనవాసాల మధ్య చేపల వ్యాపారం

దుర్వాసనతో ప్రజలకు ఇక్కట్లు

ప్రజాశక్తి - యానాం

యానాం ఫెర్రీ రోడ్డు, వెంకటరత్నం నగర్ కొత్త మసీదు వీధిలో జనవాసాల మధ్య చేపలు, రొయ్యల వ్యాపార కార్యకలాపాలతో ప్రజలకు ఇక్కట్లు పడుతున్నారు. నివాసాలకు దూరంగా చేయవలసిన వ్యాపారం ఇళ్ల మధ్యలో చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా రాత్రి పగలు చేపలు వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. దీంతో భరించలేని దుర్వాసన వెదజల్లుతుందని ప్రజలు చెబుతున్నారు. చేపలు, రొయ్యల వ్యర్థాలతో పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారుతున్నాయిని, కుక్కలు, కోళ్ళు, కాకులు వ్యర్థాలను ఇళ్ల మధ్య రోడ్లపై వదిలేస్తుండటతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ డ్రెయిన్ సదుపాయం కూడా లేకపోవడంతో పరిస్థితి దారుణంగా ఉందని, రాత్రీ పగలు తేడా లేకుండా ఆటోలలో చేపలు, రొయ్యలు లోడింగ్ అన్ లోడింగ్ చేయడం వల్ల చాలా ఇబ్బందికరంగా ఉంటుందని ప్రజలు చెబుతున్నారు. చేపలు, రొయ్యల వ్యర్థాలు నుంచి వచ్చే దుర్వాసన వల్ల శ్వాసకోశ వ్యాధులు, ఫ్లూ వంటి రోగాలు వచ్చే ప్రమాదం ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జనవాసాల మధ్య చేస్తున్న ఈ వ్యాపారాన్ని ప్రజలకు ఇబ్బంది లేకుండా మరో ప్రాంతానికి తరలించాలని ప్రజలు కోరుతున్నారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

సైనికుల్లా పనిచేయాలి...

ప్రజాశక్తి - తాళ్లపూడి

రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీల అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని టిడిపి మండల అధ్యక్షులు నామన పరమేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం తాళ్లపూడిలో పరమేశ్వరరావు ఆధ్వర్యంలో ఇరు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో త్వరలో జరగనున్న ఎన్నికల సమర శంఖారావం సభకి టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ హాజరుకానున్నారని తెలిపారు. అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు హాజరయ్యేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జనసేన కు చెందిన నామన చినబూరయ్య రాగు వీర్రాజు టిడిపికి చెందిన మాజీ ఎంపిటీసీ రేఖపల్లి భూషణం చెరుకూరి వెంకట్రావు తిగిరిపల్లి గోపి మాట్లాడుతూ ఎన్నికలు ముగిసే వరకు పొత్తు పార్టీలు నిర్వహించనున్న అన్ని సమావేశాలకు సభలకు అధిక సంఖ్యలో ప్రతి ఒక్కరు హాజరయ్యేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కొఠారు వెంకట్రావు కైకాల శ్రీను టిడిపి క్లస్టర్ ఇంచార్జిలు మైనం వెంకట్, సిద్ధ దుర్గారావు, మద్దిపాటి ప్రకాశం, టి గోపి, రాధాకష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న నాయకులు

28, 29న తెలుగు భాషా సాహిత్యంపై సదస్సు

ప్రజాశక్తి - రాజానగరం

పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలోని ఎస్‌వికెపి, డాక్టర కెఎస్.రాఉ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఈ నెల 28,29 తేదీల్లో తెలుగు భాషా సాహిత్యాలపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు జరుగుతుందని విసి కె.పద్మరాజు తెలిపారు. ఈ సదస్సు ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా తనకు, సమాపనోత్సవానికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య జి. సుధాకర్‌కు ఆహ్వానం వచ్చిందని తెలిపారు. ఎస్‌వికెపి, డాక్టర్ కెఎస్.రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ వైవివి.అప్పారావు, తెలుగు సంపద ప్రధాన సలహాదారు డాక్టర్ మూర్తి రేమెళ్ల, మహర్షి సాత్యవత్యేయ విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య రంకిరెడ్డి రామమోహనరావు, సదస్సు కన్వీనర్ డాక్టర్ కెవిఎన్‌డి.వరప్రసాద్ ఆహ్వానించారని తెలిపారు. ఈ అంతర్జాతీయ సదస్సులో ఫ్రాన్స్, అమెరికా, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి దేశాలకు చెందిన ప్రతినిధులతోపాటు బెనారస్, ఢిల్లీ, హైదరాబాదు, చెన్నై, మైసూరు వంటి ఇతర రాష్ట్రాల ఆచార్యులు, ప్రతినిధులు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు.

పాపులర్ లెక్చర్ సీరీస్ ప్రారంభం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల బయోటెక్నాలజీ విభాగం, డిబిటిసిటిఇపి న్యూఢిల్లీ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సహకారంతో పాపులర్ లెక్చర్ సిరీస్ అడ్వాన్సస్ ఇన్ బయోటెక్రానికల్స్ సీరీస్ ప్రారంభమైంది. ఈనెల 26 నుంచ 28 వరకు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కె తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగారీజనల్ జాయింట్ డైరెక్టర్ ఫర్ హైయర్ ఎడ్యుకేషన్ డాక్టర్ సిహెచ్.కృష్ణ హాజరై మాట్లాడారు. కోవిడ్ సమయంలో బయోటెక్నాలజీ ప్రయోగాలు మానవ మనుగడకు ఎంతో సహకరించాయని తెలిపారు. ప్రస్తుత విద్యార్థులు బయో టెక్నాలజీ రంగంలో పరిశోధనల వైపు ఆకర్షితులు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా లెక్చర్ సిరీస్‌లో మొదటిగా లిరీసెంట్ ట్రెండ్స్ ఇన్ మైక్రోబియల్ అండ్ ప్లాంట్ బయోపెస్టిసైడ్స్ ఫర్ క్రాఫ్ట్ ఇంప్రూవ్మెంట్ లి అనే అంశంపై హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వై.సురేష్ ప్రసంగించారు. పండించే ఆహార పదార్థాలు అన్నిట్లోనూ కూడా క్రిమి సంహారక ఎరువుల పేరుతో విషతుల్యమైన రసాయ నాలను వాడుతున్నారన్నారు. ఈ కారణంగా అనేక వ్యాధులు సంక్రమిస్తున్నాయని తెలిపారు ఈ రసాయనాలను అతి తక్కువ సంఖ్యలో వాడి ఈ దుష్ఫలితాల నుంచి బయట పడాలని తెలిపారు ఎక్కువ ఆహార పోషకాల కోసం తక్కువ సమయంలో ఎక్కువ పంట రాబడి కోసం ఈ రసాయనాలను వాడుతున్నామని వీటి వాడకం తగ్గించకపోయినట్లయితే దీర్ఘకాలంలో అనేక సమస్యలను మానవాళి ఎదుర్కొనాల్సి వస్తుందని తెలిపారు ఈ క్రిమిసంహారక రసాయనాలు భూసారాన్ని తగ్గించి నేల యొక్క స్వభావ సిద్ధమైన గుణాన్ని హరిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి చెందిన సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయనిర్మల, బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ బి.నాగేశ్వరి కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కె.అనూష, కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎ.అన్నపూర్ణ డాక్టర్ సంజీవ్ కుమార్ లు పాల్గొన్నారు.

జ్యోతిప్రజ్వలన చేస్తున్న అతిథులు

పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యార్థి దశ నుంచే పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. సోమవారం నగరంలోని దానవాయిపేట టిడిపి కల్యాణ మండపం వద్దగల శ్రీ కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాలలో కెరీర్ గైడెన్స్‌పై నిర్వహించిన సదస్సుకు ఎంపీ భరత్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. విద్యార్థినులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. స్ఫూర్తివంతమైన సందేశం ఇచ్చారు. విద్యార్థిగానే కాకుండా, సమాజంలో ఒక పౌరునిగా మీ పాత్రను బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. ఎవరో వస్తారు..ఏదో చేస్తారని కాకుండా.. ఆ 'ఎవరో' నువ్వేనని గుర్తెరిగి సమాజాభివృద్ధిలో కీలక పాత్రను ఎంచుకుని చేయాలన్నారు. పోటీ ఏదైనా విజయం నీదే కావాలనే సంకల్పంతో ముందడుగు వేస్తే..విజయం తప్పక నిన్నే వరిస్తుందన్నారు. ఆ పని నేను చేయలేనని అనుమానంతో ఒక అడుగు నువ్వు వేస్తే పరాజయం రెండడుగులు ముందుకు వేస్తుందనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. ఏ పని చేస్తున్నావో దానిపై ఏకాగ్రత ముఖ్యమని, మనసు లగ్నం చేయకుంటే దేనిలోనూ విజయాన్ని సాధించలేవని అన్నారు. ఎంత కష్టమైన పనైనా చేయగలనే విశ్వాసం నీకుంటే కచ్చితంగా చేయగలవు అన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి...

భవిష్యత్తుకు గ్యారెంటీలో ఆదిరెడ్డి వాసు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఒక్క అవకాశం ఇవ్వండి... నగరంలో నెలకొన్న సమస్యలన్నింటికి పరిష్కారం చూపిస్తానని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. 1వ డివిజన్‌లో టిడిపి నగర కమిటీ అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు పర్యవేక్షణలో మాజీ కార్పొరేటర్ కడలి రామకృష్ణ ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నగర కమిటీ ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య తదితరులతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మేజర్ సమస్యలకు టిడిపి, జనసేన కూటమి అధికారంలోకి రాగానే శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. మ్యానిఫెస్టో కరపత్రాలు, అలాగే జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ముద్రించిన కర పత్రాలను ప్రజలకు పంచారు. ఈ కార్యక్రమంలో కట్టా సత్యనారాయణ, రుద్ర, పుల్లూరి శ్రీను, కుంచే ఏసుబాబు, సురేష్, కిషోర్, ఎస్.కుమారి, స్వర్ణ, బి.సురేష్, సుబ్రహ్మణ్యం, మేడికొండ వాసు, నగర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి మరుకుర్తి రవి యాదవ్, రాజమండ్రి పార్లమెంట్ మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి సంసాని ప్రసాద్, టిఎన్‌టియూసీ నగర ప్రధాన కార్యదర్శి మిస్కా జోగినాయుడు పాల్గొన్నారు.

టిడిపిలోకి 'గుత్తుల'

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

శెట్టిబలిజ సామాజిక వర్గంలో బలమైన నాయకుడు 12వ డివిజన్‌కు చెందిన చంద్ర ఫైనాన్స్ అధినేత గుత్తుల వెంకటనారాయణ సోమవారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. తిలక్ రోడ్‌లోని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో టిడిపి, జెఎస్‌పిల ఉమ్మడి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు) కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి నాయకులు తలారి భాస్కర్, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు చాపల చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

3వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని ప్రక్కిలంక గ్రామదేవత మావుళ్ళమ్మ ఆలయం వద్ద 3వేల మందికి మంగళవారం అన్నదాన నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ జాతరను తలపించేలా జరిగిన ఈ ఉత్సవాలకి బంధువులు ముఖ్యంగా ప్రక్కిలంక గ్రామ ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తెలిపారు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం, కూనవరం గ్రామానికి చెందిన సుందరనీడి ఈశ్వరరావు, S/o. వెంకట సత్యనారాయణమూర్తి వ్యవసాయ భూముల ఒరిజినల్ దస్తావేజు టైటిల్ డీడ్ పడిపోయినవి. కూనవరం నుండి గొల్లవిల్లి సెంటర్‌కు జిరాక్స్ తీయించుకోవడానికి ఈనెల 15-2-2024న ఆటోలో వెళుతుండగా గొల్లవిల్లి సెంటర్ సమీపంలో కవర్లో ఉంచిన **ఒరిజినల్ దస్తావేజు టైటిల్ డీడ్ నెంబరు 4245/1980** అమలాపురం సబ్ రిజిస్టర్ ఆఫీస్ మరియు టైటిల్ డీడ్ పడిపోయినవి. ఒరిజినల్ దస్తావేజు టైటిల్‌డీడ్ దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

ఇట్లు: **సుందరనీడి ఈశ్వరరావు**
S/o. వెంకట సత్యనారాయణమూర్తి
డోర్ నెం. 1-18, కూనవరం గ్రామం
ఉప్పలగుప్తం మండలం
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 88977 69889

షేర్ బాండ్స్ బ్యాగ్ పోయినది

ది. 26-02-2024 అల్లూరి శ్రీహరిరాజు, తండ్రి: సుబ్బరాజు, ముమ్మిడివరం నగర పంచాయతీ, పల్లిపాలెం గ్రామ వాసిని. నేను ఆక్వా ఫీడ్స్ (రొయ్యల మేత) వ్యాపారిని. మా ఇంటి వద్ద నుండి అవంతి షేర్ బాండ్స్ జిరాక్స్ తీయు నిమిత్తం బైక్‌పై ముమ్మిడివరం పోలీస్ స్టేషన్‌కు వచ్చి చూసుకొనగ అవంతి షేర్ బాండ్స్ పేపర్ బ్యాగ్ పడిపోయినది. వెంటనే వెతకగా దొరకలేదు. నా అవంతి షేర్ బాండ్ పేపర్స్ బ్యాగ్ ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు: **అల్లూరి శ్రీహరిరాజు**
తండ్రి: సుబ్బరాజు, డోర్ నెంబర్: 3-168
పల్లిపాలెం, ముమ్మిడివరం నగర పంచాయతి
ముమ్మిడివరం మండలం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 70323 36345

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు, రాజమహేంద్రవరం
ఐ.పి. నెం. 04/2024

బిట్వీన్:
బూర్లు గౌరీశంకర్ -పిటీషనర్
అండ్
1) బంక శ్రీదేవి
2) కుకునూరి మోహన్‌కృష్ణ
3) కరణం సంతోష్
4) జిగటాపు కరుణబాబు
5) బిందాన సత్తిబాబు
6) ఉద్దండి ఆనంద్
7) గళ్ళ వెంకటేశ్వరరావు అలియాస్ శ్రీను
8) జ్యోతుల రమ్యకృష్ణ
9) మిర్తిపాటి బాలరాజు
10) కొల్లి నూకరత్నం
11) ముమ్మిడి శ్రీనివాసరావు
12) సీరం శ్రావణ్‌కుమార్
13) బత్తిన రాజేష్‌కుమార్
14) గుండరపు దుర్గాప్రసాద్
15) బత్తిన దుర్గా వినయ్
16) పేపకాయల శ్రీనివాసరావు
17) వనపర్తి దుర్గాప్రసాద్
18) కోన వీరలక్ష్మి
19) జ్యోతుల ఫణికుమార్
20)మీసాల సావిత్రి -రెసాండెంట్స్

పై నెంబరు పిటీషన్‌ను పిటీషనర్ దాఖలు చేసియున్నాడు. సదరు పిటీషనుకు సంబంధించి నోటీసులు ఆర్డరు వేసియున్నారు. సదరు వాయిదా తేది. **ది. 01-03-2024 అయివున్నది. సదరు వాయిదా రోజు ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని, లేక వకీలు ద్వారా గాని పైన తెలిపిన కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీకు పరోక్షంగా తీర్మానించబడును.

బొంగులూరి మధుబాబు
పిటీషనరు తరపున న్యాయవాది
ప్రత్తిపాడు, సెల్: 9849138626

మహారాజశ్రీ రాజమహేంద్రవరం 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 448/2022

Between:
కెనరా బ్యాంకు, దేవిచౌక్ బ్రాంచి -వాది
మరియు
1. బోయా పల్లవి, W/o. భాస్కర్, హిందు, వయస్సు 32 సం॥లు, డో.నెం. 89-11-7, గాయత్రి నగర్, హుకుంపేట, రాజమహేంద్రవరం రూరల్.
2. ఎ.వి.వి.సత్యనారాయణ, S/o. వీరాస్వామి, హిందు, వయస్సు 68 సం॥లు, డో.నెం. 79-6-3, శిరిడిసాయి వీధి, శ్యామలానగర్, రాజమహేంద్రవరం. -ప్రతివాదులు

ప్రకటన

పై నంబరు గల దావా నందు ప్రతివాదులకు శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపినను ఉద్దేశ్యపూర్వకముగా తిరస్కరించినారు. కావున పేపరు ప్రకటన ఆర్డరు వేసినారు. ప్రతివాదులు పై కోర్టు వారి ఎదుట **ది. 05-03-2024 సం॥ తేదీని ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గాని, ఎవరైనా ప్లీడరు గారి ద్వారా గాని హాజరై సమాధానము తెలుపుకోవలెను. లేని యెడల వారి పరోక్షమున తీర్మానించబడును.

P.V.S.K.SOBHANADRI SASTRY
Advocate, Rajahmundry
Cell: 9848067669

In the Court of the Hon'ble Principal District Judge (MACT) at Rajamahendravaram, E.G.District
M.V.O.P. No. 251/2023

Between:
Pedapati Manga and 3 others ***...Petitioners***
AND
Lolla Suresh and 2 Others ***...Respondents***

R-1: Lolla Suresh, S/o. Dorababu, aged 18 years, Hindu, Male, Driver of the Motorcycle bearing reg. No. AP 39 HS 1450, R/o. D.no. 5-57-2, Mayapatnam, Uppada Village, U.Kothapalli Mandal, East Godavari District.

The 1st respondent menioned above may take notice that the above O.P. filed by the Petitioner claiming compensation under M.V. Act, is posted to 13-03-2024 for service of notice to the said 1st respondent by way of paper publication and hence the 1st respondent may take notice that he has to attend the Court **at 10.30 A.M. on 13-03-2024** and if he fails to attend the court on the said day, he will be set-exparte and the case will be proceeded further in his absence.

Rajamahendravaram
Dt.20-02-2024

C.RAMA KRISHNA
Advocate for the petitioner

దావా నోటీసు
మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
O.S.No.21/2022

Between:
సలాది చిన్న సత్యన్నారాయణ ...వాది
మరియు
చిగిలిపల్లి కళ్యాణి ...ప్రతివాది

చిగిలిపల్లి కళ్యాణి, W/o.పైడినాయుడు, హిందు, వయస్సు 50 సం.రంలు, గృహిణి, డోర్‌నెం. 5-9-29, ఆంధ్రాబ్యాంకు వీధి, తర్వాణిపేట, మండపేట టౌన్, మండపేట మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు JCJC.

పై దావా నందు ప్రతివాది అయిన మీ నుండి తనకు రావలసిన తనఖా బాకీ మింజు వలె అసలు, వడ్డీ మరియు ఖర్చులుతో సహా మీ నుండి ఇప్పించమని పై శ్రీ కోర్టు వారిని కోరుచూ వాది పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో గాని శ్రీ కోర్టు వారు దావా నోటీసులు ఎన్నిమార్లు మీకు పంపించినప్పటికినీ మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాల యాపన చేయుచుండుటచే శ్రీకోర్టు వారు ప్రతివాది అయిన మీకు ఈ ప్రకటన ద్వారా సదరు పై దావా వాయిదా తెలియజేయమని ఆర్డరు వేసియున్నారు. కావున పై దావా నందు ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది.**01-03-2024**వ తేదీకి పై శ్రీకోర్టు వారి నందు వాయిదా వున్నది. అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున మీరు సదరు వాయిదా రోజు అయిన ది.**01-03-2024**వ తేదీన ఉదయం 10.30 గం॥ ని॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పై శ్రీకోర్టు వారి యెదుట ఎదుట హాజరై మీకు ఏమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల శ్రీకోర్టు వారికి తెలియజేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది. లేకున్నచో మీ పరోక్షమున శ్రీకోర్టు వారు తీర్మానింతురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వులననుసరించి)

ఆలమూరు **మేడపాటి రవి షణ్ముఖరెడ్డి**
ది.26-02-2024 **గొలుగూరి బుల్లిరెడ్డి**
అడ్వకేట్స్, అనపర్తి.

ప్రకటన
మహారాజశ్రీ పశ్చిమగోదావరి జిల్లా, కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
Cr. I.P. No. 2/2021

మధ్య:
కొవ్వూరి శివారెడ్డి, S/o. రామారెడ్డి, హిందువు, వయస్సు 45 సం॥లు, వ్యాపారం, డోర్ నం. 125-23ఇ/1, సాయి టవర్స్ దగ్గర, చక్రధర్ హాస్పిటల్ వెనుక, వి.ఎల్.పురం, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా. **-పిటీషనరు**
మరియు
1. నిమ్మల ధన బాలాజి, S/o. సుబ్బారావు, హిందువు, వయస్సు 44 సం॥లు, వ్యాపారం, గ్యాస్ కంపెనీ వీధి, కొవ్వూరు, కొవ్వూరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా.
2. నిమ్మల శ్రీలక్ష్మి, W/o. ధన బాలాజి, హిందువు, వయస్సు 37 సం॥లు, గ్యాస్ కంపెనీ వీధి, కొవ్వూరు, కొవ్వూరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా.
3. కురెళ్ళ చంద్రశేఖర్, S/o. లజపతిరావు, హిందువు, వయస్సు 44 సం॥లు, డోర్ నం. 12-15-5/1, గాయత్రి థియేటర్ దగ్గర, హెడ్ పోస్ట్ ఆఫీసు, కొవ్వూరు, పశ్చిమగోదావరి జిల్లా.
4. పెరవలి శ్రీదేవి, W/o. రంగ ప్రసాద్, హిందువు, వయస్సు తెలియదు, గృహిణి, డోర్ నెం. 2-116, వినాయక గుడి వీధి, వేములూరు, పశ్చిమగోదావరి జిల్లా. **-రెస్పాండెంట్లు**

పై గ్రంధములో పిటీషనరు, 1 మరియు 2వ రెస్పాండెంట్లుకు ఎన్నిమార్లు కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినను, 1 మరియు 2వ రెస్పాండెంట్లు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోనందున, శ్రీ కోర్టు వారు ఈ పత్రికా ప్రకటన ద్వారా 1 మరియు 2వ రెస్పాండెంట్లకు తెలియజేయునది ఏమనగా, **ది. 13-03-2024న శ్రీ కోర్టు వారు ఎదుట ఉదయం 10.30 నిమిషాలకు** 1 మరియు 2వ రెస్పాండెంట్లు వ్యక్తిగతంగా గాని, ప్లీడరు సమక్షంలో గాని హాజరయ్యి ఏమైనా ఆక్షేపణలు గాని, వాదనలు గాని తెలుపుకోవలెను. లేనిచో శ్రీ కోర్టు వారు 1 మరియు 2వ రెస్పాండెంట్ల పరోక్షంలో పిటీషను తీర్మానించెదరని తెలియజేయడమైనది.

జి.మోహన వంశీ
రాజమండ్రి న్యాయవాది, రాజమండ్రి
ది.22-02-24 సెల్: 9441485759

In the Court of the VIth Addl. District Judge, Kakinada
G.O.P. No. 7/2024

(In the matter of the Minor Daughter by name Vedurupaka Tejaswini, Now aged 15 years, being minor to sale of the property by her mother & natural guardian Vedurupaka Dhana Lakshmi)

Between:
Vedurupaka Tejaswini, D/o. late Teja @ Tataji, Hindu, aged 15 years, being minor, Rep. by her mother and Natural guardian Vedurupaka Dhana Lakshmi. ***...Petitioner***
AND
1. Vedurupaka Rathnam
2. Nellipudi Krupavathi
3. Vedurupaka Vijayalakshmi
4. Vedurupaka Rama Tulasi
5. Vidiluri Durga Surya Rathnanjali
6. Vedurupaka Dhanalakshmi

...Respondents

జనరల్ నోటీసు

పై నెంబరు కేసులో పై మైనరు పిటీషనరు అయిన Vedurupaka Tejaswini గారి తండ్రి అయిన V.Teja @ Tataji మరణించినందున షెడ్యూలు ఆస్తిలో అయిన వాటాకి రాబడిన భాగములో మైనరు యొక్క చదువుల నిమిత్తం క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని అమ్ముటకు తల్లిగారు అయిన వెదురుపాక ధనలక్ష్మి గారికి పర్మిషన్ ఇవ్వమని పై కోర్టులో GOP No. 7/2024 పిటిషన్‌ను దాఖలు చేయగా ఆక్షేపణలు నిమిత్తం **తేది. 20-3-2024న వాయిదా వేసి వున్నారు.** కావున ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** కోర్టుకు హాజరై తెలుపుకోవలెను. లేనియెడల కేసు పరోక్షమున తీర్మానించబడును.

SCHEDULE

Former East Godavari District, currently Kakinada District, Kakinada Taluk, Samalkota Sub-Registry, Samalkota Municipality, Bhimavaram Suburb, Veerraghavapuram Village, Sy.No.2 having removed the dilapidated thatched house having Old Door No. 10-4-11, later on constructed Bungalow tailed house, having Assessment No. 1066004384, New Door No. 10-4-10 an extent of 170 sq.yards or 142.13 sq.mts site including a tailed house, bounded by and having measurments as follows.

EAST: 48 ft. or 14.63 mts., joint way between this house and house belonging to Doolla Tatabbai. **WEST:** 48 ft. or 14.63 mts site belonging to Kottu Chinnayamma. **NORTH:** 32 ft. or 9.758 mts Raja Veedhi. **SOUTH:** 32 ft. or 9.758 mts site belonging to Yalla Tatabbai.

(By Court Order)
UPPALA PRAVEEN
Advocate, Rangampeta
Kakinada, Cell: 9908827980